బడ్జెట్ పై చర్చ పూర్తి అయింది. ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చకు సమాధానం ఇచ్చారు. ఈ చర్చవల్ల సమాధానం వల్ల తేలిన ముఖ్య అంశాలు కొన్ని వున్నాయి. రాష్ట్రం ఆర్థికస్థితి అనుకున్నంత బాగుండలేదు. రిజర్వు బ్యాంకు నుంచి 'ఓవర్ డ్రాఫ్ట్' చేసి డబ్బు తెచ్చుకుంటేను, కేంద్రం దగ్గర అప్పు చేస్తేను గాని బడ్జెట్ లో లోటు కొంత వరకైనా పూడడంలేదు. 1956లో అంధ్రప్రదేశ్ ఏర్పడ్డప్పుడు 60, 70 కోట్ల రూపాయలుగా వున్న రాష్ట్ర ఆదాయం జాదాపు 100 కోట్లయినా, ఆ మొత్తం అంతా రెవిన్యూ ఖాతా ఖర్చులకే సరిపోతూ వుండడం విచిత్రమైన విషయంగా తోచక మానదు. ఈ ఖర్చు ఇట్లా తలబరువై పోతున్నందువల్ల నే కేంద్రం దగ్గర ఋణం, రిజర్వు బ్యాంకులో ప్రతి ఏడాదీ పెద్ద మొత్తాల అప్పు పుట్టించుకోవలసి వస్తున్నది. అనగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నానాటికి తీసికట్టుగా తయారౌతున్నదనే అర్థం చేసుకోవలసి వస్తున్నది.

మరి ఈ సందర్భంలో శ్రీ మొరార్జీ కేంద్ర బడ్జెట్ చర్చకు సమాధానం ఇస్తూ రాష్ట్రాలు రిజర్వు బ్యాంకులో ఓవర్ డ్రాఫ్టులు తీసుకుంటూ వుండడంపై చేసిన హెచ్చరికను రాష్ట్ర ప్రభుత్వం గుర్తు వుంచుకోవలసి వుంటుంది. ఇంత వరకు రిజర్వుబ్యాంకులో ఓవర్ డ్రాఫ్టులు తీసుకుంటున్న రాష్ట్రాలకు ఇక అసౌకర్యం లభ్యం కాని ఏర్పాటు చేయగలమని ఆయన పార్లమెంటుకు హామీ ఇచ్చారు. ఈ పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ కొత్త పన్నుల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడం వినా చేయగల్గిన దేదీ లేదనే స్పష్టపడుతున్నది.

అయితే ప్రభుత్వం ఇప్పుడు సాలుకు సగటున 98 కోట్ల చొప్పున 5 సంవత్సరాలలో 45 కోట్ల రూపాయల అప్పు పన్నులను విధించాలని ఆలోచిస్తున్నది. ఇది ప్రణాళికను సుష్ఠుగా అమలు జరపాలంటే విధిగా జరగవలసిన పనిగా ఆర్థిక మంత్రి తెలియజేస్తున్నారు; నిజమే కాని, ఇంత ఎత్తున పన్నుల భారాన్ని భరించగల శాపత్తు రాష్ట్రానికి వున్నదో లేదో కూడా ఆలోచించుకోవాలి. ఎందుచేత నంటే కొత్త పన్ను అనగానే అందరికీ భూమిశిస్తు, నీటి తీరువలను పెంచడం ఒకటి తేలికగా కన్పిస్తుంది. ప్రణాళికా సంఘం ఇంకా ఇతర ఆర్థిక వేత్తలుకూడా ఈ భూమిశిస్తును ఇంకా పెంచవచ్చునే సూచనలు చేస్తున్నారు. ఇది యదార్థమైన పరిస్థితులను గ్రహించి అనే మాటగాని, పన్ను భారం ఎట్లా ప్రచలితం అవుతున్నదో ఎరిగి అంటున్న మాట అని గాని చెప్పలేము.

ఎకరానికి ఇప్పుడు దాదాపు అన్ని శరాల సుంకాలతో రైతు 30 రూపాయల వరకు పన్ను కట్టవలసి వస్తున్నది. ఎకరాకు రెండు పుట్లు రాలుబడి వుంటుందని అంచనా వేస్తే (ఇది కూడా చాలాఎక్కువ అంచనా) పుట్టి 200 రూపాయల చొప్పున 400 రూపాయలు ఆదాయం వస్తుంది. దానిమీద ముమారు రు30 లు పన్ను ఇప్పుడు వసూలు చేస్తున్నారు. మరి ఆదాయపు పన్ను విధింపు దగ్గర ఇద్దరు పిల్లలు వుంటున్న బాల్లకు రు 3600 ల ఆదాయం మించితే గాని పన్ను పడడం లేదు. భూమిశిస్తు విషయంలో ఈ పిల్లల మద్దింపు పద్ధతే అసలు లేదు. అదీగాక రాష్ట్రంలో ఒకటి అర ఎకరం భూవసతి వున్న జనం అధికంగా వున్నారు. వీరికి ఇప్పుడు విధిస్తున్న పన్నునే కట్టడం కష్టంగా వుంది. ఇంకా శిస్తును, తీరువను పెంచడం అంటే కొట్టిన పేలుపే కొట్టడంగా వుండదా? ఇది సకల ఆర్థిక ధర్మాలకు విరుద్ధం కాదా?

కాబట్టి, రాష్ట్రం ఈ పన్నుల విధింపులోనేమి, లేక, ఆదాయాన్ని పెంచుకొనే ఆలోచనల విషయంలోనేమి కొత్త పద్ధతులను అనుసరించవలసివుంటుంది. ఇప్పుడు బస్సురూట్లను జాతీయం చేసినందువల్ల, పాఠ్యగ్రంథాలను జాతీయం చేసినందువల్ల ప్రభుత్వానికి బాదరబందీ అధికమైందేగాని ఆదాయం పెరిగిన జాడ ఏదీ కన్పించదు. వీటిని తిరిగి ప్రైవేటు వ్యాపారులకు అప్పగించివేస్తే ప్రభుత్వానికి చాలా కలసివస్తుంది. పరిస్థితులు పరిపక్వం చెందక ముందు ఇటువంటి పనులు చేయడం వల్ల సత్ఫలితాలకు బదులు దుష్ఫలితాలే కల్గుతుంటాయి.

అభివృద్ధి కోసం ప్రజలు త్యాగం చేయడం మంచిదే; ఆ త్యాగం అవసరం కూడాను. అయితే, భవిష్యత్తు లాభం కోసమే త్యాగాలు చేయాలనడం, వర్తమానంలో వట్టి కష్టాలే తప్ప సుఖాలు వుండవనడం ప్రజాస్వామ్య పద్ధతి ప్రణాళికలకు లక్ష్యం కానేరదు; కాకూడదు. అది కమ్యూనిస్టుల వాదం. ప్రజాస్వామ్య పద్ధతిలో ముందు లాభంతోపాటు సద్యః ఫలితంకూడా వుండాలి; లేకపోతే ప్రజలలో అసంతృప్తి అధికంఅయి అశాంతి తెచ్చి పెడుతుంది.

ఇంతకీ ఏమి జరగాలన్నా రాష్ట్రం ఆర్థికపరిస్థితి బాగుపడవలసి వున్నది. ఇన్నేళ్లుగా అది బాగుపడడం లేదంటే దాన్ని బాగుచేసే కీలకం ఏదో మనకు అందకుండా వున్నదనే అర్థంచేసుకోవాలి. ప్రభుత్వం ఈ విషయమై నిపుణులద్వారా పరిశీలనచేయించి రాష్ట్రం ఆర్థికంగా సమస్థితిలోకి రావాలంటే ఏమి చేయవలసి వుంటుందో తేల్చుకొనడం ముఖ్యం.

పిహెచ్. డి. (తెలుగు) ఉత్తీర్ణులు లేవు

తిరుపతి, మార్చి 27: 1961 జూన్‌లో జరిగిన తెలుగు పిహెచ్. డి. (ప్రాత) పరీక్షలో ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ఇజ్రేల్ కు అమెరికా రష్యాల మండలింపు

సిరియా స్థావరాలపై దాడికి నిరసన: నివేదిక పంపాలని సమితి సంఘానికి మండలి ఉత్తర్వు

బిక్యరాజ్యసమితి, మార్చి 28:

సైబీరియన్ సరస్సు ప్రాంతంలో ఈ నెల 16 న సిరియన్ స్థావరాలపై కాల్పులు చేసినందుకు ఇజ్రేల్‌ను రష్యా, అమెరికాలు నేడు భద్రతామండలి చర్చ సందర్భంలో మందలించాయి.

మూడు గంటలసేపు చర్చించిన అనంతరం వచ్చేవారం ప్రారంభంలో నివేదిక అందాలని సమితిపర్యవేక్షణ సంఘాన్ని ఆదేశించాయి. సంప్రతింపులకు ఇళ్ళడకు రావలసిందిగా స్వీడన్ మేజర్-జనరల్ కాన్‌హోల్మ్‌ను అభ్యర్థించాలని అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవన్‌సన్ చేసిన ప్రతిపాదనను అంతా అమోదించారు.

ఇజ్రేల్ దురాక్రమణ గానించిందని సిరియా చేసిన ఫిర్యాదును పోలండ్ ప్రతినిధి పొటాప్ కూడా సమర్థించారు. సిరియా సీరిమి వహించిందని, ఇజ్రేల్ కూడా ఇట్టి పర్యటలు పాగించకుండా ఉండేట్లు ఇజ్రేల్‌ను ఖండించాలని సూచించారు.

కాల్పుల్లో జరిగిన నష్టం, ప్రతీకారం రెండూ జరిగినట్లు నివేదిక తెలుపుతోందనిస్వీడన్ అన్నారు. ఏమైనా ఇజ్రేల్ ప్రతీకారచర్యలు సాగించడం సమర్థింపతగినది కాదన్నారు.

సరస్సు పూర్వదిక్కు ప్రాంతాన్ని ఆక్రమించుకోవడమే ఇజ్రేల్ లక్ష్యమని సిరియా ప్రతినిధి ఫరీద్ జెలాబీ ఆరోపించారు.

ఇజ్రేల్ ప్రతినిధి మైకేల్ కోహేన్ సమాధానమిస్తూ సరస్సు పూర్తిగా ఇజ్రేల్ భూభాగంలో వున్నదని సిరియన్ వారు అటు ప్రవేశించే హక్కు లేదని చెప్పారు.

ఇజ్రేల్ భూదురాక్రమణను అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి మహమ్మద్ అల్ జయత్ విమర్శించారు. ఇజ్రేల్ ఇచ్చే వంకలు నమ్మదగినవిగా లేదన్నారు.

అమెరికా వైఖరి తమ కౌతుకం కలిగించిందని ఇజ్రేల్ విదేశాంగ మంత్రి గోల్డా మేయర్ అన్నారు.

ముందటి సమావేశం జరిపే వాతావరణం ప్రారంభానికి కాయజాలా పడింది.

రాష్ట్రంలో స్టాంపు డ్యూటీ తగ్గింపు

కేంద్ర సూచనకు రాష్ట్ర ప్రభుత్వాంగీకారం

న్యూఢిల్లీ, మార్చి 28: న్యాయవాదుల సమ్మెకు విధించే స్టాంపు డ్యూటీ చట్టాన్ని తగ్గించడానికి అంగీకరించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసింది. న్యాయవాదుల చట్టం మీద జరిగిన చర్చలో పార్లమెంటు సభ్యులు పై మాటన చేశారు.

శ్రీ ఖోబ్రాగడె ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ హజార్నవీస్ లిఖిత పూర్వక సమాధానమిస్తూ ఉత్తరప్రదేశ్ పంజాబు మధ్యప్రదేశ్ సౌరాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ రాష్ట్రాలలో స్టాంపు డ్యూటీ చట్టాలు తగ్గించడానికి అంగీకరించమని తెలిపాయని, ఇతర ప్రభుత్వాలు ఈ విషయమయి యింకా పరిశీలన చేస్తున్నాయని చెప్పారు. న్యాయవాదుల చట్టంలోని మూడవ అధ్యాయం అమలులోకి వచ్చే తేదీనుంచి అనగా 1961 డిశంబరు 1 నుంచి ఒక వ్యక్తిని న్యాయవాదిగా నమోదు చేయడానికి సంబంధించిన స్టాంపు డ్యూటీ చట్టంలోని నిబంధనలు అమలులో వుండకపోవడం వల్ల ఆ తేదీ తరువాత నమోదుకు స్టాంపు డ్యూటీ చెల్లించ నవసరంలేదని బరిస్సా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు తమ అభిప్రాయాన్ని తెలియజేశారని మంత్రి చెప్పారు.

ఇతర ప్రభుత్వాలనుంచి డిశంబరు 1961 కి ముందే సమాధానాలు వచ్చాయి గాని పైవిషయాన్ని ప్రస్తావించినట్లు కన్పడలేదని ఉపమంత్రి తెలియజేశారు.

వారసత్వ బిల్లు

న్యూఢిల్లీ, మార్చి 28: ఆస్తి వారసత్వ హక్కుల విషయంలో హిందువులు, బౌద్ధులు, సిక్కులు, జైనులు తదితరులతోపాటు పార్శీలకుకూడా సమాన హక్కులిచ్చే భారతీ వారసత్వ (సవరణ) బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

రైళ్లలో ఏడాదికి 8 హత్యలు 151 దోపిడీలు

న్యూఢిల్లీ, మార్చి 28 రైలుబండ్లలో ఏడాదికి సగటున ఆరు, లేదా ఎనిమిది మంది ప్రయాణీకులు హత్యకు గురి యౌతున్నారని, 151 దోపిడీలు జరుగుతున్నాయని రైల్వేల ఉపమంత్రి శ్రీ పి నవాజ్ ఖాన్ ఇవాళ లోక్‌సభలో శ్రీ విభూతి మిశ్రా ప్రశ్నకు సమాధానమిస్తూ తెల్లడించారు.

ఈ హత్యలు, దోపిడీలు నివారించడానికి ప్రభుత్వం ఏమైనా పథకం తయారుచేశారా అని అడిగ్గా, కొన్ని రాష్ట్రాలలో జరగకుండా చూచే కార్యభారం రాష్ట్రప్రభుత్వాలదని శ్రీ పి నవాజ్ చెప్పారు.

తెలంగాణా రాజకీయ బాధితుల ఇబ్బందులు

ముఖ్యమంత్రి వద్దకు వాయబారం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 28: తెలంగాణా రాజకీయబాధితుల రాయబారవర్గం మొన్నటి విన్న మేయరు శ్రీ రామూర్తి నాయుడు నాయకత్వమున ముఖ్యమంత్రిని, రెవిన్యూమంత్రిని కలుసుకొని ప్రభుత్వ ఉత్తరువుల ప్రయోజనము పొందుటలో రాజకీయబాధితులు ఎదుర్కొంటున్న చిక్కులను వివరించారు.

ఉపయోగించే భూములు అటవీశాఖ ఇతరుల ఆక్రమణలోవున్నాయనీ, ఇతర భూములు వ్యవసాయానికి పనికిరావనీ అందువలన ప్రభుత్వ కంచెభూములను, అడవిభూములను కేటాయించాలని కోరారు.

ముఖ్యమంత్రి, రెవిన్యూమంత్రి విన్న పములు సానుభూతిపూర్వకంగా విని ఈ విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

రాయబారవర్గంలో శ్రీ యం తులు కోదాటి నారాయణరావు, కంది శ్రీనివాసరావు, కృష్ణదాస్ జోషీ, పి. శ్రీరాములు, కొటాం లక్ష్మీనారాయణ, యం. బుచ్చయ్యకూడా వున్నారు.

మంత్రుల శాఖలపై మధ్యప్రదేశ్‌లో తగవు

ముఖ్యమంత్రిదే అధికారమని కాంగ్రెసు అధిష్ఠానవర్గం

న్యూఢిల్లీ, మార్చి 28: మధ్యప్రదేశ్ కాబినెట్ మంత్రులకు పోర్టు ఫోలియోల పంపిణీపట్ల చెలరేగుతున్న చీచీని కాంగ్రెసు వున్నతాధికారవర్గం నిరసించినట్టు తెలిసింది.

సహచరులను ఎన్నుకోవటం, వారికి వివిధశాఖలు అప్పగించటం, ముఖ్యమంత్రి యిష్టానుసారం జరగాల్సిందేనని కాంగ్రెసు వున్నతాధికారం ఈ వారంలో రాజధానిని సందర్శించిన కొంతమంది కాంగ్రెసు ప్రముఖులకు సూచించింది.

శ్రీ కైలాస్ అంతరంగిక మంత్రిత్వశాఖ యివ్వకపోతే ముఖ్యమంత్రికి సుద్దకు నిస్వమని మధ్యప్రదేశ్ మంత్రి వర్గంలోని కాంగ్రెసు సభ్యుల తరఫున కాంగ్రెసు అధ్యక్షుడికి తెలియచేసినట్టు తెలిసింది.

కటాంగా సమస్య

షోంబే తేలనివ్వడంలేదని అదోలా ఆరోపణ

లియోపాల్డ్‌విల్లే, మార్చి 27:— కటంగా అధ్యక్షుడు షోంబే అసలు విషయం తేల్చకుండా కాలయాపనతో కాలక్షేపం చేస్తున్నారని కాంగో ప్రధాని శ్రీ సైరిల్ అదోలా నేడు ఆరోపించారు.

షోంబే నేడు జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీ అదోలా చేసిన ప్రకటనలో ఇలా వున్నది:

"ఖచ్చితమయిన నిర్ణయాలు చేసేందుకు తనకు అధికారాలులేవని ప్రకటించేందుకు షోంబే సమకూర్చుకున్నాడు. ఇక్కడ జరిగినదల్లా కటంగా రాజధాని అక్రమాక్రమణకు నిర్ణయించాలని ఒక పూర్వ చూపిస్తున్నారు. కటంగా ప్రతినిధి వర్గం ఇలా వ్యవహరిస్తుంటే యీ ఏర్పాటు సమస్య తేలడానికి జరిగే తదుపరి ఖచ్చితమని, అందుకు బాధ్యత ఆయనే వహించాలని షోంబేకు చేయు వచ్చుకెప్పు ప్రయత్నిస్తాం."

మూడురోజులపాటు నిర్విరామ సమావేశాల తరువాత తిరిగి నేడు ప్రారంభమైనాయి. ఇది ఇలా వుండగా కటంగాలో వసూలు అన్ని రాష్ట్ర కార్యకర్తల సమావేశాన్ని ఏప్రిల్ 3 న ఇక్కడ జరిపిందనలు సిందిగా సమితి ముఖ్య ప్రతినిధి శ్రీ రాబర్ట్ గార్డినర్‌కు కాంగో అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ జోసెఫ్ కాసాబుబు తెలిపారు.

ఎలిజబెత్‌విల్లే, మార్చి 27 కటంగా రాజధాని లోగల బుబాకా కర్మాగారాన్ని శిథిలంచేసి పటాలంవారు కారణమని ఆరోపణలు నిరసించినట్లు తెలుస్తున్నారు. అప్పుడే కొందరు నిన్న నే వచ్చారు. శిథిలంలో 40 మంది కార్మికులున్నారు.

అణ్వస్త్ర పరీక్షల ఆచూకీ కేంద్రాల స్థాపన సమస్య

అణ్వస్త్ర ప్రేలుళ్ళను కనిపెట్టగల కేంద్రాలను కట్టదలచిన ప్రదేశాలలో కొన్ని కొల్పాలని శ్రీ వి. కె. కృష్ణ మీనన్ చేసిన సూచనపట్ల భారతదేశంలోని శాస్త్రవేత్తల సందేహం వెలిబుచ్చుతున్నారు.

ఈ కేంద్రాలవల్ల కమ్యూనిస్టుదేశాలలో జరిపే ప్రేలుళ్లు కనిపెట్టవచ్చునని అమెరికా భూభాగంపై జరిపే కనిపెట్టడంకన్న, సీడన్‌లో కేంద్రం నెలకొల్పితే రష్యాలో జరిగే ప్రేలుళ్లు తెలుస్తాయి. కాని అది పూర్తిగా తటస్థ దేశం అని చెప్పేందుకు వీలులేదు.

ఈ విషయంలో జపాన్ చేసిన సూచన కొనసాగుతున్నది. ఉత్తరం నుంచి దక్షిణం వరకు పరిశోధనా కేంద్రాల నడుమను ఏర్పాటు చేయాలని జపాన్ కోరింది. వాటిలో జాతీయ సరిహద్దు సముద్ర గర్భం కెంటికి తరలించిన పరిశోధనలు జరిపే పరికరాలు వుంటాయి. కాని భారతదేశంలో ఇంతవరకు సీస్మోగ్రాఫులే ఆధారం. ప్రేలుళ్లు కనిపెట్టడానికి రష్యా జరిపిన మెగాటన్ బాంబు ప్రేలుళ్లు మెసహా మరి వాయుమండలంలో జరిగిన ఇతర ప్రేలుళ్లను ఈ సీస్మోగ్రాఫులు కనిపెట్టలేకపోయాయి.

అక్టోబరు 30,30 లలో సోవ్యాజంబా ప్రేలుడు పరీక్షలు జరిగాయి, వాటి సీస్మిక్ తరంగాలు ఢిల్లీకి అందడానికి 4 నిముషాలు పట్టింది. కాని వాయు తరంగాల ప్రయాణానికి కొలను గంటలు పైగా పట్టింది. ఆ ప్రేలుళ్లు వాయుమండలంలో 50-60 కి. మీ. ఎత్తున జరిగాయి. సీస్మిక్ కల్లోలాలు పుట్టకి తగిన శక్తి కలవట వల్ల కాయి. అయితే చిన్న ఎత్తున జరిగే ప్రేలుళ్ళయితే సముద్రంలో కల్లోలం, సృష్టించలేవు. ఈవిషయాలన్నీ శ్రద్ధగా పరిశీలించిన డా॥ శ్రీ ఎ.యస్. టాండన్ 'ఇండియన్ జర్నల్ ఆఫ్ మీటియరాలజీ అండ్ జియోఫిజిక్స్' లో ఒక వ్యాసం ప్రచురించారు.

జపాన్‌లోవలె భూమిపై, వాయుమండలంలోను కూడా ఈ పరిశోధనా కేంద్రాలు నెలకొల్పదలచని ప్రతిపాదన సూచించారు. ప్రేలుళ్లు సమాచారం చేయడానికి శాస్త్రీయ పద్ధతిని రూపొందించారు. ఈ పద్ధతిని కూడా శ్రీ టాండన్ వివరించారు.

ఇంతకూ వచ్చిన చిక్కంటే ఈ ప్రేలుళ్ళల్ల నిర్వచిక ఆయుధాగారాల నరు పట్టటం సాధ్యంకాదు. ప్రేలుళ్ళ మూలంగా సముద్ర తరంగాల కదలికలు కనిపిస్తాయి. భూకంపం సంభవించినా కూడా ఇలాగే కల్లోలాలు కనిపిస్తాయి. కనుక ఏది ప్రేలుడో ఏది భూకంపమో ఖచ్చితంగా చెప్పలేం. ఉరుములతో కూడిన తుఫాను వచ్చినా ఇలాగే తరంగాల కదలిక సంభవం, అయితే కొద్దిరోజులు శ్రద్ధగా పరిశీలించిన మీదట ఆ కదలిక తుఫానువల్ల సంభవించినదీ లేక ప్రేలుడు వల్ల జరిగినదీ తెలుస్తుంది. ఈ పరిశీలన రష్యా తమ పొగించిన ప్రేలుళ్ళ సమయం, స్థలం, గురించిన సమాచారం ఇవ్వకపోవడం ఒక అడ్డంకిగా వచ్చింది. అమెరికా ఇట్టి సమాచారం అందజేసి ఎంతో సహకరించింది.

ఇక మూడవ సమస్య హిమాలయ పర్వతశ్రేణి. ఇది వాయుమండలంలో గానివ్వండి, సముద్రంమీదుగా వచ్చేవి గానివ్వండి ఏ తక్కువకక్షి తరంగాల సూచనలను ఇవతలకు రానివ్వదు.

ఇన్ని చిక్కులున్నా భూమిపైన, వాయుమండలంలోను కూడా ఈ పరిశోధనా కేంద్రాలు నెలకొల్పదలచని ప్రేలుళ్ళను కనిపెట్టవచ్చునని భారతీయ శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు. ప్రస్తుతం షిల్లాంగ్‌లోవున్న కేంద్రంతో పాటు మరో రెండింటిని అవగా ఉత్తర కాశ్మీరులో ఒకటి, ఢిల్లీ లేదా డెహ్రాడున్‌లో ఒకటి, నెలకొల్పాలని కోరుతున్నారు. మేఘాలయ బాంబుప్రేలుళ్ళను కనిపెట్టగలిగింది షిలాంగ్ కేంద్రమే. కాని సోవ్యాజంబా ప్రేలుళ్ళ ఆరాతీయలేక పోయింది.

అమెరికన్ నిపుణులు ఉత్తర ధ్రువపు దేశాలలో 120 కేంద్రాలు నెలకొల్పడం గురించి పరిశీలిస్తున్నారు. ఇవి అమెరికాకు స్నేహంగానో తటస్థంగానో వుండే దేశాలు. అట్టి రెండు కేంద్రాలకు అవసరమైన పరికరాలు భారతదేశానికి ఇవ్వజూపారు. కాని భారత్ అలాంటివి కొంచి రష్యాపై ఒక బాలీసుగా వ్యవహరించ కలదలేదు. సమితి అనుమతితో అమెరికాలో జరిగే ప్రేలుళ్లను కనిపెట్టే పిలుపూడా సమర్థంగా ఉపయోగపడుతుందని భారత్ అంటున్నది. మీనన్ ప్రతిపాదనలు భారత్ తాత్కాలికంగా ధృవంచేసుకుంటాయబడినట్టివే.

గత జూన్‌లో అమెరికన్ నిపుణుల బృందం ఆసియాదేశాలు పర్యటించింది. వాయు, సముద్ర, తరంగాల కదలికను కనిపెట్టే కేంద్రాల ప్రేలుళ్ళ సమస్యపై వాద ప్రతివాదాల సందర్భంలో ఒక సూచనబలంగా వినవచ్చింది. అమెరికాకు రెండుదేశాల పరిశోధనాకేంద్రాలను కనిపెట్టే శక్తి వంతమయిన సాధన సామగ్రి వున్నది.

—ప్లైట్స్‌మన్ సుంబ్రి

విశ్వకిరణ శక్తి పరిశోధన కృషి

హైదరాబాదులో హైడ్రోజన్ బెలూన్ ప్రయోగం సఫలం

బొంబాయి, మార్చి 28: బొంబాయిలోని కాస్మిక్ కిరణాల పరిశోధనా సంస్థ శాస్త్రజ్ఞుడు, ప్రొఫెసర్ ఎం. జి. కె. మీనన్ నిన్న ఉదయం హైదరాబాదులో పెద్ద హైడ్రోజన్ బెలూను పంపి దానిని ఎగురవేశారు. అక్కడ ప్రపంచ ప్రసిద్ధిలో అమెరికా జాతీయ అంతరిక్ష ప్రయోగకేంద్ర (నాసా) శాస్త్రజ్ఞుడు టెక్సాస్ (అమెరికా) లోని ఫ్రాన్ పుడ్ పద్ధతి అట్టి బెలూను నే పదిలారు.

ఈ బెలూన్లు విద్యుచ్ఛక్తి తంతిమెత్త ఛాయాగ్రాహక పరికరాలతో 36000 మీటర్ల ఎత్తు కు తీసుకొని పోగలవు. ఒక్కో బెలూను లో భూగోళంపై వివిధ ఎత్తుల్లో కాస్మిక్ కిరణాల శక్తిని పరిశీలించడానికి భారత్, అమెరికాలు చేపట్టనున్న సమష్టి కార్యక్రమంలో ఈ బెలూన్ల ప్రయోగం ఒక భాగమని శ్రీ మీనన్ వెల్లడిచేశారు.

హైదరాబాదు అయస్కాంత భూమధ్యరేఖకు సమీపంలో వుంది. ఫ్రాన్ పుడ్ 40 డిగ్రీలు పైనవుంది.

ఈ బెలూన్లు పుదజనితో నింపబడాయి. పెక్కు గంటలబాటినిఅంతరిక్షంలో ఎగురనిచ్చి అనంతరం నుండి భూమిని చేరే అణువుల శక్తిని కొలవనున్నామని వారు తెల్పారు. ఈ ప్రయోగం చాలా జయప్రదమైందనీ తెలియక 90 శాతం అడుగుల ఎత్తున 6 గంటలపేపు అంతరిక్షంలో ఉన్న తరువాత అందులోని పరికరాలు భూమిపైకి పడవేయడమైనదని శాతావరిశోధక సంస్థ ఉద్యోగి డా. జి. కొ శే ఇవాళ ఉదయం పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

బెలూన్‌లోని స్యాక్షియల్ ఫోటోఫలకాలు సమోరాష్ట్రంలోని ఉష్ణమండల జిల్లాబర్నీలో నిన్న పాయంత్రం 5 గంటలకు దొరికాయట.

పాకిస్తాన్ లో అల్లర్లకు కలకత్తా కాబూల్‌లు కారణం

అయూబ్ ఖాన్ ఆరోపణ

రావల్పిండి, మార్చి 28: పాకిస్తాను లో అరాచకానికి అల్లర్లకు కారణభూతమైన కక్షులయొక్క అసలు స్థావరాలు, కాబూల్ లోను కలకత్తాలోను వున్నాయని, ఈ కక్షులు ఏమాత్రపు బలహీనతవున్నా వారి ఆటోట పాకిస్తానుపక్కలో బల్లెపుపోటుగా పరిణమిస్తున్నాయని పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, పెషావర్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ఆరోపించారు.

"ఈ దుష్టశక్తులు అర్థకంగా పటిష్ఠమైనవి, తక్కిన వ్యవస్థీకరణ పొందినవి. అంచేత మనదేశపు శాంతిని ఎదుర్కొనడానికి చాలకపోతున్నది" అని ఆయన పేర్కొన్నారు.

"పాకిస్తాను ఉనికిని సహించలేని కక్షులు సమస్యగానే వున్నాయి. ఇవి అల్లరిచేస్తున్నాయి" అని విశ్వవిద్యాలయ విద్యార్థులను అయన హెచ్చరించారు.

కలకత్తాలో దుష్టశక్తులకు స్థావరాలున్నాయి అని శ్రీ అయూబ్ ఆరోపించడం రెండో సారి. మనుగడ మార్చి 22 న లాహోర్‌లోకూడా కలకత్తా కమ్యూనిస్టులు పాకిస్తానును అరాజకం చేస్తున్నారని ఆరోపణ చేశారు.

ఈ ఆరోపణలోని అంతరార్థం తూర్పుపాకిస్తాను అల్లర్లకు కలకత్తా కక్షులు కారణమని పేర్కొనడమేనని పరిశీలకులు భావిస్తున్నట్లు కరాచీ వార్త. అధికారుల అంచనాలు, భావన కూడా తూర్పుపాక్ విద్యార్థి అల్లర్లను కలకత్తా పరిసరాలలోగల కక్షులు నడుపుతున్నాయనేటట.

ఢాకా నిప్పాకై అందోళన చేసిన వారికి కాబూలు అయుధసాయం యిస్తున్నందున కాబూలును అయూబ్ నిందించారని అనుకుంటున్నారు.

బెంగాలీ లిపి మార్పు:

కరాచీ, మార్చి 28: హిందూ సంస్కార సంస్కృతుల ప్రభావంనుంచి కలకత్తా ప్రభావంనుంచి తూర్పు పాకిస్తానును రక్షించడానికి బెంగాలీ, ఉర్దూలకు ఒకే లిపిని వుంచటం మేలుగా వుంటుందనే కోణంతో అయూబ్ సమర్థించారు.

ఏదేమయినా విషయంలో నిర్ణయాన్ని పార్లమెంటుకు వదలడమే మంచిదని ఆయన భావిస్తున్నారట.

కర్నాఫులీ ప్రాజెక్టు

కరాచీ, మార్చి 28: తూర్పు పాకిస్తాను కర్నాఫులీ ప్రాజెక్టు నిర్మాణంవల్ల భారతభూభాగం కొంత మునిగిపోతుందని దీనికి పరిహారం ముట్టనందువలన సంప్రదించి నిర్ధారణ చేయనిదే ప్రాజెక్టు ప్రారంభించ రాదని భారత్ చెప్పిన అభ్యంతరాలను లెక్కచేయక పాకిస్తాను యీ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మార్చి 31 న తేదీ శనివారం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

దీని నిర్మాణానికి 10 కోట్ల డాలర్ల వ్యయమవుతుంది. ఇందులో 3 కోట్ల డాలర్లను అమెరికా యివ్వనున్నది. అమెరికా రాయబార కార్యాలయం విడుదల చేసిన ప్రకటన సమర్థించి యీ ప్రారంభోత్సవాన్ని అయూబ్ చేస్తారు.

గుంటూరు పెదనందిపాడు బస్సులు

ఆర్యా, గుంటూరునుండి పొన్నూరు ఇంటూరు చందోలు బాపట్లమీదుగా పెదనందిపాడుకు బస్సులు నడుపుతున్నారు. ఒక్కొక్కరోజున బస్సు వెళ్లినతరువాత 4 గంటల వరకు బస్సు రాదు. బాపట్ల పెదనందిపాడు మధ్య పేరే ప్రయాణసౌకర్యం లేదు. ఈ పరిస్థితులలో ప్రయాణీకులు ఇబ్బందులు చెప్పశక్యంకాదు. గుంటూరునుండి బాపట్ల వరకుబస్సులు ఇంటూరు చందోలుమీదుగా నడిపించి గుంటూరు నుండి పెదనందిపాడుమీదుగాబాపట్లకు బస్సులు నడిపించినచో ఈ మార్గ ప్రయాణీకులకు చాల ఉపయోగము జరుగును. ఆర్. టి. సి. వారు ఈ విషయమును పరిశీలించి ప్రయాణీకుల సౌకర్యములు పెంపొందింపవలెనని కోరెదను.

(గుంటూరు),

—రావిపూడి యోగేశ్వరస్వామి.

* * *

బాపట్ల-పెదనందిపాడు బస్సులు

ఆర్యా, బాపట్ల - పెదనందిపాడు బస్సులు విపరీతమైన రద్దీగా యుంటున్నవి. ఎన్నో బస్సులు, మెడల్లో బొమ్మలు పోవుచున్నవి. పనిపిడ్డలతో ప్రయాణించు ఆడవారిసంగతి చెప్పనక్కరలేదు. ఈ బస్సులు గుంటూరు నుండి బయలుదేరి పొన్నూరు, చందోలు మీదుగా వచ్చుటవలన (దాదాపు 60 మైళ్ళు) పరియాన రోడ్డు లేనందువల్ల పరియాన వేళలకు వచ్చుటలేదు మరి పాయింత్రం బస్సులు 6 గంటలతరువాత ఒకటి రెండు బస్సులు తప్ప మిగిలినవి జరిగినదిగా వానికి సంబంధించిన ఫలితములను ఇంతవరకు తెలియపరచలేదు. మా ధరఖాస్తులకు 0-15 పైసల స్టాంపు అడ్రసుతో కవరు జతపరచినను మా ఫలితములనుగూర్చి తెలుపకుండుట శోచనీయమగా యున్నది. నిరుద్యోగముతో కృంగుచుమా అర్థికముగా వలసుచు కూడ విపరీతమగు ఖర్చులను భరించి ఇంటర్వ్యూలకు వెళ్ళినను ఇన్నిదినములవరకు ఫలితములు తెలుపకుండుట విచారణీయము. అధికారులు ఈ విషయమును తన న్యాయము కలుగచేసెదరని ఆశిస్తున్నాను

(పెల్లూరు) ఎస్. ఎస్. కామయ్య.

* * *

పెద్ద నయాపైసలు

ఆర్యా, బ

3 వ ప్రణాళికలో గోదావరి బరాజ్ నిర్మాణం అసాధ్యం

శాసనసభలో ఆర్థికమంత్రి జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 29 "గోదావరి ఆనకట్ట ప్రమాదస్థితిలో వున్నదని శ్రీ మూర్తిరాజు గారు అన్నారు. అటువంటి అందోళనకరమైన సమాచారము ప్రచారము చేయడము కుంచిత కొదుమరమ్మతు అవసరము కావచ్చు. పట్టువుంటే బరాజ్ కట్టుకోవచ్చు అది కాలపరుగు లేదా అయితే ప్రణాళికలో ఏర్పాటు చేసుకోవచ్చు" అని ఆంధ్ర ప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 61 63 బడ్జెటు అదనపుకర్చులు గూర్చి జరిగిన చర్చకు సమాధానముగా శాసనసభలో చెప్పారు. సభాపతి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథము అందుకాని కృష్ణ ఆనకట్టలాగా ప్రమాదము జరిగేవరకు కట్టరాదని మూర్తిరాజు అడిగారని, కొత్తగా బరాజ్ కట్టకోవాలని ఇంజనీర్లు నివేదిక పంపారా లేదా అని అడిగారు.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బదులు చెబుతూ: అది బాగా పరిశీలన చేసి మాకు సేకరించాని తెలియదని, అడ్డుగోదావరి ఆనకట్ట తలుపులు ఏర్పాటుచేస్తే ఆనకట్ట నిలుస్తుందో లేదో నని ఇంజనీర్లు అనుమానపడ్డారని అన్నారు.

సగము సగము పనిగాక బరాజ్ నిర్మించుంటే మంచిదని ఇంజనీర్లు తీర్మానిస్తే ఇచ్చారా లేదా అని శ్రీ విశ్వనాథము ప్రశ్నించగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆ సంగతి ఇంజనీర్లు చెప్పవలసినదనుకుంటాను. పట్టువుంటే బరాజ్ కట్టుకోవచ్చునని అందరికీ తెలియజేసినట్లు అయింది అని అన్నారు.

ఆంధ్రలో రాజ్యసభ ఎన్నిక ఫలితాలు

కాంగ్రెస్‌కు 4 స్థానాలు

ప్రతిపక్షానికి 2 లభ్యం

హైదరాబాద్, మార్చి 29 : ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ నియోజకవర్గము నుండి అరా రాజ్యసభ సభ్యులల్లో ఖాళీ అయిన కాంగ్రెసు గెల్చుకుంది మిగిలిన రెండింటిలో ఒకటి కమ్యూనిస్టు ఒకటి స్వతంత్ర కమ్యూనిస్టులు బలపరచిన అభ్యర్థికి లభించాయి

ఎన్నికైన కాంగ్రెసువారు: శ్రీమతి సి. అన్నపూర్ణమ్మ రాజు, శ్రీ యస్. వి. తిమ్మారెడ్డి, శ్రీ వి. సి. కేశవరావు, శ్రీ కె. వెంగళరెడ్డి.

మిగతా రెండు స్థానాలకు కమ్యూనిస్టు శ్రీ పి. కె. కుమారన్, కమ్యూనిస్టులు బలపరచిన శ్రీ కె. వి. రఘుబాధరెడ్డి.

ఇండిపెండెంటు అభ్యర్థులు శ్రీ కొమ్మవాద వాసిరెడ్డి, శ్రీ ఇ. భవానీప్రసాద్ ఓడిపోయారు.

ఇచ్చిందని, ఏటా కొన్ని కేంద్రాలకు జీవితకాలం కార్పొరేషన్ ద్వారా లభించే మొత్తాలకంటే అది ఆయా జిల్లాలకు ఇవ్వబడు తోందని శ్రీకాకుళానికు కూడా రెండు లక్షలు ఇచ్చినట్లు జ్ఞాపకమని అన్నారు. విశాఖపట్నం ఎమ్మెల్యే శ్రీ పట్టమై సంగు ఎదురు దాన్ని మరువలేని, ఆ పట్టణము అభివృద్ధికి తగు చర్య తీసుకోగలరని అన్నారు.

హార్బర్ పీర్లు పూర్తి కావాలకు వెచ్చించే మొత్తము 7 లక్షలలో 4 లక్షలు పైన ఉద్యోగులు వాళ్లు ఉండేందుకు ఏర్పాటని, ఆంధ్రప్రదేశ్‌కు ఒక పర్యాటక విహారస్థలము అవసరమని అది 4200 ఇసుక్రస్టు కి ఎకరం ఉన్నందున ఆ ప్రశ్నకము వృద్ధిచేయు ప్రభుత్వము నిర్ణయించిందని ఆర్థిక మంత్రి అన్నారు.

కోత తీర్మానాలు వీగిపోయాక 5,18,96,400 లకు సభ్యులు మంజూరు చేశారు అదిగాక 56-57, 57-58 అదనపు వ్యయాలకింద పన్నెండుకోట్ల పైచిలుకు వ్యయానికిగూడా సభ్యులు మంజూరు ఇచ్చారు.

అంతటితో సభను రేపు ఉదయము 9 గం సభాపతి వాయిదా వేశారు.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి ప్రయత్నాలు

బడ్జెట్ చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి సమీక్ష

హైదరాబాద్, మార్చి 29 : ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బడ్జెట్ పై జరిగిన చర్చకు నిన్న సమాధానమిస్తూ రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి ప్రయత్నాలు పరిశ్రమలు ఈ పరిశ్రమలన్నింటిని ప్రధాన కార్యక్రమంగా చేపట్టుతోందనన్నారు. పైగా పేటు జ్యాయాలాలు పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రభుత్వం తగు ప్రోత్సాహం ఇస్తోందని చెప్పారు

(ఆర్థికమంత్రి ప్రసంగం కొంతమేరకు నిన్నటి ప్రచురించాం మిగతాభాగం ఇక్కడ పొందుపరుస్తున్నాం.—సం.)

పారిశ్రామికాభివృద్ధి

మూడో ప్రణాళిక మొదటి ఏడు 48 కోటు ఖర్చు చేశాము. రెండో ఏడు 50 కోటు ఖర్చు చేస్తాము, తక్కిన మూడేళ్లలో 65 కోట్లు చొప్పున ఖర్చు చేయగలము అని కొందరు అడుగుతున్నారు. 305 సు సమంగా కాగితము కాని ఖర్చు చేయలేము చివరి సంవత్సరాలలో ఎక్కువ ఖర్చు చేయగలము. రెండో ప్రణాళిక అనుభవము మనకు వుంది. 305 లో 200 కోట్లు కేంద్రము మనకు ఇస్తుంది. అది స్థిరమైన విషయం. 105 కోట్లు మనము పన్నులో, ఋణాలలో, చిన్న పొదుపు ద్వారా మనము పద్ధతిగా చేసుకోవాలి. మన దృష్టిలో వున్న మార్గాలద్వారా దాన్ని పెంచుకోవాలి.

'మన రాష్ట్రము యొక్క ప్రణాళికలను, పథకాలను వృద్ధి చేసుకోవాలి. దానికి ఆర్థికస్థితి చక్కగా చేసుకోవాలి. చేసుకోవలసిన పనులైనా పుష్కలమైన డబ్బుకుబట్టి మనము అడుగు వేయవచ్చని వుంటుంది. ప్లానులో చేయకపోయినా ఖర్చు చేయవలసి వుంటుంది.

బంజరుభూముల పంపకాన్ని గూర్చి మీకు తెలుసు. మనమే నిర్ణయించుకున్నాము. ప్రభుత్వములో 80 రకముల యాకరాలని కొందరు 40 లక్షల యాకరాలని కొందరు అంటున్నారు. 17 లక్షల యాకరాలు ప్రభుత్వ స్వాధీనములో వుండగా 9 లక్షలు పంపకమైనవి. ఇంకా ఎడెనిమిది లక్షలు పంపకానికున్నాయని రివిన్యూబోర్డు నివేదిక వున్నది.

శ్రీ సుందరయ్య: పాసుకు లాయకీ భూమి 40 లక్షలు యాకరాలు, 80 లక్షలు పట్టుగడ్డి, 70 లక్షలు అడవి భూములు వున్నట్లు ప్రభుత్వనివేదిక తెలుపుతోంది. మరి మీరు చెప్పిన అంకెకుమించినది ప్రయత్నపూర్వకముగా చేతుల్లో వున్నదా?

ఆర్థికమంత్రి. నాకు అర్థంకలి తెలియదు. మూడేళ్లలో ఈ పంపకము పూర్తి చేయగలమన్నాము. మనము ఉపజ్ఞాపాలు చేసినంత తొందరగా దీని పంపకము జరగదు.

శ్రీ సుందరయ్య: కొన్ని కోట్ల నిబ్బంది తగ్గించారన్నమాట నిజమా?

ఆర్థికమంత్రి. మరో మూడు మాసాలు వుంటారు.

ఎన్. జి. ఓల సమస్య

ఎన్. జి. ఓలసంగతి ప్రభుత్వదృష్టిలో వున్నది అయిదుకోట్ల రూపాయల 59 లో తీర్మానాలు హెచ్చించాము. హెచ్చు ధరలు అలవెన్సు తీరులో కలిపే కార్యక్రమం పెట్టుకొన్నాము. ఇందువల్ల సగం బాటుకు మూడుకోట్లు హెచ్చించాము. 59 నుంచి స్థానిక సంస్థల్లో వున్న నిబ్బందిలో ఏడుకోట్లు ఉపాధ్యాయులు మన్నుసుబారికి హెచ్చించాము. వెంకటేశ్వర్లుగారు మన మేమీ చేయలేదనడం బాధ్యతారాహిత్యమయినదవుతుంది. ఈసారు 41 కోట్లు నిబ్బంది తీర్మానాలకు అవుతోంది. మనకున్న ఆర్థికస్థితి మాసుకొని వారిగాని, కేంద్రప్రభుత్వనిబ్బందితో గాని పార్టీ దేశాలతో గాని పోల్చడం బాగుండదేమో. ప్రతిపాదన ఈసంగతి చెప్పడం బాగుండలేదు. ఈ రాష్ట్రంలోనే స్థానికసంస్థలు, రాష్ట్రప్రభుత్వం నిబ్బంది అని విభేదం లేకుండా ఫాగాటాము. ఆర్థిక మయిన చిన్న చిన్న పందర్భాలుంటే బాటికి న్యాయం చేస్తాము కొన్ని పందర్భాలలో తీర్మాన నిర్ణయం అమలులో ఆలస్యం జరిగింది కొన్ని పద్ధతులు అయింది గతి మూడు నాలుగేళ్ళలో మనం చేసినపనులు మంచివే. కొంతవరకు మన నిబ్బందికి సహాయం చేశాము.

అధ్యక్షులు: మద్రాసుతో పోల్చి చూస్తే ఎలావుంది?

ఆర్థికమంత్రి: మిత్తిమీదనుద్రాసు, మైసూరులకన్నా కొన్ని తరహాలలో తగ్గివుండవచ్చు చేయాం. గ్రామాధికారుల విషయంలో 1958 లో రు. 28 లక్షలు సహాయం చేశాము. ఉన్నత 35 సంఘంవారి కాత్కాలిక సహాయ నిధార్థులు ప్రకారం మొన్న 90 లక్షలు చేశాము. గ్రామాధికారులకు మన కాత్కాలిక సహాయం 105-115 లక్షలవరకు పెంచాము.

"అవలు మద్యనిషేధాన్ని శ్రీ విశ్వనాథంగారు మొదలు పెట్టారు. కొన్ని పాంథిక కాపనాలలో కొన్నిలోపాలుండవచ్చు కొందరు త్రాగుతున్నా, పేదవారికి లాభించిందనేమాట ఒప్పుకు తీరాలి విశ్వనాథంగారు ఆకాటి అభిప్రాయం మార్చుకొని వుండవచ్చు.

శ్రీ లక్ష్మన్న దారిద్ర్యం ఎక్కువ వున్నతోట్ల దొంగ సారా హెచ్చు అన్నది నుర్తించారా?

ఆర్థికమంత్రి: అది వుండవచ్చు సమకోండి.

"ఇంకో పొదినపాట లందకొండి తగం. ఇది తగ్గించదానికి అందరి సహాయం కావాలి చిన్నవారికేగాక పెద్దవారికి ప్రభుత్వం పట్టుకుంటోంది."

హోమ నివారణ

'రాయలసీమలో మెట్టకాలువాల్లో విపరీతమైన పరిస్థితిని ఎదుర్కొనవలసివస్తుంది. ఒకటిన్నర కోట్లు ఖర్చు చేసుకున్నాము. మళ్ళీ ఈ ఏడాది అంతా నిధి వృతముగా గాకపోయినా కొన్ని కోట్లు ఎక్కువ పైనందుకు 80 లక్షలు ఖర్చు చేశాము. అందువల్ల హోమాన్ని కాస్త నివారణ పరిష్కరించడానికి 12-18 ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టులు మన పెట్టుకోమన్నారు కేంద్రప్రభుత్వము బావుల త్రవ్వకము, భూసారసంరక్షణ ఆదిగాదల కార్యక్రమాలకు 7 కోట్ల 25 లక్షలకు ప్రణాళిక చేశాము. కేంద్రానికి పంపించాము. కాస్త పరిష్కారమార్గానికి యత్నము చేస్తున్నాము.

శ్రీ నాగిరెడ్డి. ఎంతమందికి పని కల్గింది ఇప్పటికి?

ఆర్థికమంత్రి: చెప్పలేం. 1961 లో ఒకటిన్నర కోట్లు ఖర్చు చేశాం. పని ఎందరికి కల్పించామో చెప్పలేము.

శ్రీ నాగిరెడ్డి: ఇప్పటికి 27 లక్షలు ఖర్చు చేశామన్నారు. రాయలసీమలో నేగాక కొరత ప్రాంతాలలో ఖర్చు చేశామన్నారు. ఇందులో తాత్కాలిక హోమ నివారణ కింద ఖర్చు చేశారా?

ఆర్థికమంత్రి: చెప్పినదే ఖర్చు 27 లక్షలలో 17 లక్షలు అనంతపురానికి.

పరిపాలనా పూర్వక్రమము పెంచడానికి తగుచర్యలు తీసుకుంటున్నాము. అధికారాలు బదలాయింపుచేస్తున్నాము. చిన్న నిబ్బంది, స్టెనోగ్రాఫర్లను జిల్లా స్థాయిలోనే ఎంచుకోవాలని ఉన్నతస్థాయి సంఘం సిఫార్సు ప్రకారము చేశాము కేంద్రము ఇక్కడ మెడికల్ స్టోర్సు పెడుతున్నారు గనుక మేము పెట్టదము లేదు. మనము వివిధ విషయాల్లో ముందుకు పోవాలి."

శ్రీ విశ్వనాథము: శాసనసభ్యులకు పాకార్యాలు చేయిస్తారా?

ఆర్థికమంత్రి చిన్న విషయాలు. తరువాత చూస్తాం.

శ్రీ విశ్వనాథం: చిన్నవే గనుక పద్దుబాటు చేయించండి.

శ్రీ బాలలాల: జాగార్లుపాగర్ ఒకటేదక అన్నారు. అంటే 21 చేలకు స్కూళ్ళకు పుస్తకాలలో ప్రభుత్వం పంపేట్టు చేస్తారా?

ఆర్థికమంత్రి: ఇప్పుడు ఎల్లా జరిగేదో చెప్పడము కష్టం. మనము ఒకటికి అంటున్నాము. బాగు వప్పుకుంటారో లేదో చూడాలి.

శ్రీ సుందరయ్య. కొత్త తీర్మానాలకు సమాధానాలు మాకు పంపిస్తారా?

ఆర్థికమంత్రి: వీలైతే చూస్తాము.

శ్రీ విశ్వనాథం: ఇంగ్లండులో పాంప్రజాయం వుంది. అది మంచిది అది అనలంబించండి.

ఆర్థికమంత్రి: అక్కడ ఇన్ని కోత తీర్మానాలు వుండవేమోనండి.

శ్రీ విశ్వనాథం: ప్రభుత్వము తొందరగా సమాధానాలు ఇచ్చివుండవ అన్ని వుండకపోవచ్చు.

ఆర్థికమంత్రి: సమాధానాలు ఇచ్చినా, ఇవ్వకపోయినా కోత తీర్మానాల అంకె తగదు.

తరువాత వివిధపద్దులపై ఓటింగ్ జరిగింది.

శ్రీ పి. రాజగోపాల నాయుడు (స్వతంత్ర) రివిన్యూపద్దుక్రింద ఖర్చులో రు 10 ల లో పుస్తకు చెల్లించేవారికి మాఫీ చేయాలని ప్రతిపాదించిన కోత తీర్మానమునకు అనుకూలముగా 70 వ్యతిరేకముగా 155 మంది వున్నందున కోత తీర్మానము వీగిపోయిందని సభాపతి ప్రకటించారు.

బంజరు భూముల పంపకము సరిగా లేనందున సమగ్రమైన భూ సంస్కరణలచట్టము లేనందున, రివిన్యూ పద్దుక్రింద రు 100 లు తగ్గించాలని శ్రీ స్వర్ణ వేమయ్య తెచ్చిన కోత తీర్మానము వీగిపోయింది. కోతకు అనుకూలముగా వున్నవారి సంఖ్య 55 మంది. తిరస్కరణముగా 18, 161 మంది వ్యతిరేకముగా ఓటు చేశారు.

తెలంగాణేతర ప్రాంతాలలో మద్య నిషేధము సరిగా పనిచేయనందుకు మద్య నిషేధము పద్దుక్రింద ఒక రూపాయి ఖర్చు కోత చెయ్యాలని శ్రీ తెన్నేటి విశ్వనాథము ప్రతిపాదనకు అనుకూలముగా 70 మంది, వ్యతిరేకముగా 143 తటస్థముగా ఒకరు వున్నారు.

అమ్మకాల పన్నుల సమూలలో ఉద్యోగులకు నిరంకుశాధికారాలను ప్రభుత్వము దత్తము చేసినందుకు వర్తకులు కొన్ని దొంగలుగా వ్యవహరిస్తున్నట్లు చిత్రించడము చేత రు 100 లు కోత చేయాలని శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు తీర్మానానికి 63 గురు అనుకూలంగాను 147 వ్యతిరేకముగా వున్నందున కోత వీగిపోయింది.

నిత్యజీవిత అవసర వస్తువులు, మీదు మిక్కిలి తిండిగింజల ధరలు పెరిగి చిన్న ఉద్యోగస్థులు కార్మికులు పేద, మధ్య తరగతి ప్రజలు కోవలేక బాధలు పడుతుంటే ధరలను అదుపులోపుపెట్టి కనీసము తిండి గింజలను సరసమైన ధరలకు అందించలేని ప్రభుత్వ విధానాన్ని నిర్మించుటకు సుంకుల తీతాల పద్దులో రు 100 లు కోత కోయాలని శ్రీ స్వర్ణ వేమయ్య పెట్టిన తీర్మానానికి అనుకూలముగా 69 వ్యతిరేకముగా 166 వచ్చి తీర్మానము వీగిపోయింది.

యస్. జి. ఓల ఉపాధ్యాయులు, పాఠశాల తరగతి ఉద్యోగుల జీతాలను కేంద్ర ప్రభుత్వములోని అదే తరగతి వారి జీతాలతో సమానముగా పెంచనందుకు పెరిగే ధరలతో సమానంగా జీతాలు పెంచనందుకు సుంకుల తీతాల పద్దులో రు 100లు తగ్గించాలని శ్రీ స్వర్ణ వేమయ్య ప్రతిపాదించిన కోతకు అనుకూలముగా 70, ప్రతికూలముగా 146 వచ్చి తీర్మానము వీగిపోయింది.

కోత తీర్మానాలన్నీ వీగిపోయి బడ్జెట్ ఖర్చుకు రు 57,74 18,800 లు సభ్యులు మంజూరు చేశారు. సభను మరుసాడు 8½ గంటలకు వాయిదా వేశారు.

శాసనసభ హక్కులకు భంగం కాదు

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వ చర్యను సమర్థించారు.

మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు:

"ఈ వ్యవహారంలో రాజ్యాంగ విరుద్ధము, అక్రమము, అనదగినది ఏమీ లేదని నాకు తోస్తున్నది. రాజ్యాంగం ప్రకారం డబ్బు విషయాలన్నీ శాసనసభలో ప్రతిపెట్టవలసినవే అయినా అదికూడా బిలులనుబట్టి చూడవలసి వుంటుంది. ఈసుధీను లేలేకనాచూసేవుద్దేశం ప్రభుత్వానికి లేదని చెప్పగలను. పరిపత్తులో బడ్జెట్ చర్చ రెండురోజులలో ముగిసింది గనుక నేను సమాధానం ఇవ్వవలసివచ్చింది."

"దీనికి కొన్ని సంప్రదాయాలున్నాయి 1958 లో మద్రాసు శాసనసభలో చర్చ ముగియడానికి ఒకటి జ మునుపే పరిపత్తులో ఆర్థికమంత్రి సమాధానమిచ్చారు. 1960 లో కేంద్ర ఆర్థికమంత్రి బడ్జెట్ చర్చపై సమాధానం రాజ్యసభలో మూర్తి 6 వ ఇచ్చారు. కాని లోక్‌సభలో 10 వ ఇచ్చారు. కనుక సమాధానం ఎలా జరగవచ్చునో అప్పుడు ఇచ్చితీరాలని రాజ్యాంగంలో పేర్కొనలేదని గుర్తించాలి"

"గతంలో శాసనసభలోనే బడ్జెట్‌ను ముందుగా ప్రతిపాదించేవారు. కాని నిరుడు రెండు సభలలోను ఒకేసారి సమర్పించాలని నిర్ణయించారు. ముమ్మందు వీలైనంతవరకు, వ్యవహార సలహా సంఘం కార్యక్రమం నిర్ణయిస్తే ఈ సభలోనే ముందుగా చర్చ జరిపి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా వుంటాను."

శ్రీ తెన్నేటి: "మద్రాసు శాసనసభలో ఇట్టి సంఘటనే జరుగగా నా సూచనను సమర్థించడం జరిగింది. ఒకసారి డబ్బు విషయాలు ఇక్కడ ప్రతిపెట్టాక పరిపత్తు బాటిపై తన చర్చలు ముగించే వీలులేదు."

శ్రీ పి. సుందరయ్య: లోక్‌సభలో కంటే చాలా ముందుగానే రాజ్యసభలో చర్చ ముగుస్తూ వుండడం అలవాటు. రాజ్యసభలో చేయబడిన సూచనలను లోక్ సభ పరిశీలించే వీలుకలిగిందడమే దీని లక్ష్యం. అయితే పార్లమెంటుకు, శాసనసభకు తేడావున్నది ఇకముందు రెండు సభలలోను ఒకేసారి బడ్జెట్‌ను సమర్పించినా, పరిపత్తులో చర్చను శాసనసభ చర్చ అనంతరం ప్రారంభిస్తే మంచిది.

శ్రీ పావులాల: డబ్బుకు సంబంధించిన అన్ని ప్రకటనలలోను శాసనసభకే అధికారం వున్నది. పరిపత్తు కేవలం చర్చిస్తుంది. బడ్జెట్ పై వోటుచేయదు. కనుక శాసనసభ పరిశీలనమందుపూర్తి కావాలి. ఈ దృష్ట్యా ఆర్థికమంత్రి చర్య సభా హక్కులకు, హక్కులకు, భంగకరమే.

పి. రాజగోపాలనాయుడు: సభాపతి ఈ విషయంలో తీర్పునిస్తే ముందుముందు కూడా పనికొస్తుంది.

సభాపతి తీర్పు: డబ్బు వ్యవహారాలలో ప్రజలచే ఎన్నికైన ప్రతినిధులుగల ఈ సభకే అంతిమాధికారం అనడంలో రెండు అభిప్రాయాలు అంటూ లేవు. ఈ సభకే ప్రాముఖ్యం వుండాలి. అయితే రాజ్యాంగం లో ఎక్కడా కూడా దీన్ని సరిగా చిత్రంగా పేర్కొనలేదు. కనుక ప్రభుత్వం పరిపత్తులో ముందుగా సమాధానంఇవ్వడం న్యాయవిరుద్ధంకాదు. నా ఉద్దేశంలో, డబ్బు వ్యవహారాలలో ఆర్థికమంత్రి ముందుగా పరిపత్తులో సమాధానమివ్వడంగాని, విధానాలు వివరించడంగాని తగదు. కనుక ప్రతిపక్ష నాయకుల అభిప్రాయాలను ప్రభుత్వం గమనించి ఇకముందు ఇటువంటివి జరక్కుండా చూడాలని కోరుతున్నాను. ప్రస్తుత వ్యవహారాలలో సభా హక్కుల భంగం కలిగినట్లు నాకు తోచదు.

డొండపర్తిలో అగ్నిప్రమాదం

విశాఖపట్నం, మార్చి 27 : నిన్న ఉదయం డొండపర్తిలో ప్రమాదకరంగా కాటిఆకుల పాక అంటుకుంది. విపరీతంగా గాలివీస్తున్న సమయంలో అగ్నిశకటదళం వారు సకాలంలో వచ్చి మంటలు ఆర్పి పెద్ద ప్రమాదం జరుగకుండా నివారించారు. (స్వ. వి.)

బొగ్గు రవాణాను మెరుగు పరచే అవసర చర్యలు

ప్రభుత్వం తీసుకుంటున్నదని స్వరణ్ సింగ్ వెల్లడి :

న్యూఢిల్లీ, మార్చి 29: బొగ్గు రవాణాను మెరుగుపరచేందుకు ప్రభుత్వము ప్రణాళికా సంఘంతోను అందుకు సంబంధించిన మంత్రిత్వ శాఖలతోను సంప్రతించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నదని ఉక్కు, ఇంధన, గనుల శాఖామంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో 'బొగ్గు కొరత' సమస్య ఎలా పరిష్కరించబడుతుందని అన్ని పక్షాల సభ్యులు అడిగారు. ఇందన, గనుల మంత్రిని కాకేలు మంత్రిని ప్రశ్నించారు. శ్రీ హెచ్. వి. కామథ్ విషయమై శ్రీ స్వరణ్ సింగ్‌ను ప్రశ్నించినప్పటికీ బొగ్గు కొరత సమస్య పరిష్కారానికు సమస్త సంగుణ పరిస్థితిని వివరించవలసిందిగా సభాపతి కాకేలు మంత్రిని కోరారు.

వర్తమాన సంవత్సరంలో బొగ్గు రవాణా గనులనుండి దగినంతగా మెరుగవుతుందని భావిస్తున్నామని శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు. బొగ్గు వినియోగమయ్యే కొన్ని కోట్ల బొగ్గు కొరత వున్నదని అంగీకరించారు అయితే ఆ కొరత రవాణా యిబ్బందులవల్ల కలదని, ముఖ్యంగా బెంగాల్, బీహార్ ప్రాంతాలనుండి జరిగే రవాణాలోని యిబ్బందులవల్ల నని శ్రీ స్వరణ్ సింగ్ వివరించారు,

బొగ్గు కొరత సమస్యపై తమకు, కాకేలు మంత్రికుమధ్య అభిప్రాయ భేదమేమీ లేదని చెప్పారు,

విజయనగరంలో సబ్ కోర్టు

మంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 27: శాసనసభ సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, పరిషత్ సభ్యుడు శ్రీ ఎ అప్పలనాయుడు, విజయనగరం పురపాలక సంఘాధ్యక్షుడు న్యాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు విజయనగరములో సబ్ కోర్టు ఏర్పాటుచేయాలని కోరుతూ ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

ప్రజలు, న్యాయవాదుల సంఘం అనేక సార్లు ఈ విషయమై కోరివున్నారని, విజయనగరములో సబ్ కోర్టు ఏర్పాటుకు చర్య తీసుకోవాలని విజ్ఞప్తి ద్వారా వీరు కోరారు.

రాష్ట్రంలో కార్మిక సంక్షేమ నిధి

హైదరాబాద్, మార్చి 28: ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక సంక్షేమనిధి నొకదానిని నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వము సంకల్పించింది

ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శాసనసభలో ఈ సమాచారాన్ని నిల్లడిస్తూ కార్మిక సంక్షేమనిధి నుబాయిదా కిల్లు తయారయిందని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలిపారు.

ఈవిషయంలో బొంబాయి చట్టాన్ని అనుసరించి నుబాయిదాలల్లు తయారు చేశామని మంత్రి తెలియజేశారు.

పంచదార ధర తగ్గే ఆశ లేదు

న్యూఢిల్లీ, మార్చి 28 : ఎగుమతి సుంకం తగ్గిస్తే తప్ప దేశంలో పంచదార ధర తగ్గించే అవకాశంలేదని, కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఎగుమతి సుంకాన్ని తగ్గించే ఆలోచన ఉందా అని అడగ్గా, "ఇదే చాలా చిక్కు విషయం. నే నేం చెప్పినా ధరలు ఎగుడు దిగుడు అవుతాయి. ఇటువంటి విషయాలు నిర్ణయం జరిగేలోగా, తర్పించడం మంచిదికాదు" అన్నారాయన.

మంత్రుల పర్యటన

హైదరాబాద్, మార్చి 27. విద్యాశాఖామంత్రి శ్రీ పి. వి. రాజా ఏప్రిల్ 2 వ హైదరాబాగు హాలా ఎక్స్‌ప్రెస్‌లో వారంగల్ 6 వ తేదీనవిరూపములో తిరిగివస్తారు.

వైద్యం, ఆరోగ్యశాఖల మంత్రి శ్రీ ఎస్. ఆర్. కె. శివరావుప్రసాద్ ఏప్రిల్ 2 వ తేదీన విజయవాడమీదుగా చిలకపల్లి వెడతారు. తెనాలి, రేపల్లె, మంచిలీపట్నం, పుల్లిపాలెం, కోడూరు, అవనిగడ్డ, పామర్రు, పురిటిగడ్డ, నిమ్మగడ్డ, మచిలీపట్నం, బంగారుమేళ్ళరంగోల్లపాలెం, కమ్మనమూరు, భావదేవరపల్లి వంగిగడ్డ, పామాయలంకపల్లి 7 వ తేదీకి తిరిగివస్తారు.

ఋతువులు



శేఖర్ జ్యూలర్స్

బంగారు వజ్రముల సెట్టు ఆభరణములు మరియు నగిషి పని గల వెండి సామానులకు నమ్మకమైన షాపు.

39, నేతాజీ సుబాస్‌చంద్రబోస్ రోడ్, మద్రాసు-1.

ఫోన్ : 32198

మావద్ద కొనిన నగలను అమ్ముటకు వచ్చినపుడు మా కంపెనీ బిల్లులతో వచ్చినయెడల ఆ రోజు మార్కెటు పటరం రేటు ప్రకారము మేము తీసుకొందుము.

—L. R. Swami



డెట్ తో ఉతికిన మీ బట్టలను సగర్వంగా ధరించండి.



పెద్ద ప్యాకెట్ డెట్ తో స్టెయిన్ లెస్ స్టీల్ చెంచా ఉచితం

రాష్ట్రవ్యాప్తంగా తూర్పు పాకిస్తాన్ విద్యార్థుల సమ్మె

విద్యావేత్తల, అధికారుల ఆందోళన

ఢాకా, మార్చి 28 పాకిస్తాన్ తూర్పు రాజ్యాంగాన్ని నిరసిస్తూ ఢాకా విశ్వవిద్యాలయం తూర్పుపాకిస్తాన్‌లోని ఇతర కళాశాలల, విద్యార్థులు నేడుకూడా సమ్మె చేశారు. పలులలో తీర్మానాలు ఆమోదించారు.

విద్యార్థులలో రాష్ట్రవ్యాప్తంగా ప్రబలిన ఈ అశాంతిపట్ల అధికారులు విద్యావేత్తలు, తమ ఆందోళన వెలిబుచ్చారు ఢాకా, రాజశాహి, ఖుల్నా, ఇంజనీరింగు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, రాష్ట్రంలోని విద్యా సంస్థల అధిపతులు, ఇక్కడ సమావేశమై పరీక్షలు దగ్గరకొస్తున్న ఈ సమయంలో విద్యార్థులలో ఈ అలజడి రేపడంపట్ల ఆందోళన వెల్లడించారు దీనివల్ల కళాభివృద్ధికి చెప్పలేని హాని కలుగగలదని హెచ్చరించారు అనుసరించిన ప్రకారం పరీక్షలు జరపాలని నిశ్చయించారు అశాంతి రెచ్చగొట్టే శక్తుల నెగుళ్ళు నేయకుండ తీసుకోదగు చర్యలను చర్చించారు

గవర్నరు శ్రీ అజంఖాన్ ప్రసంగిస్తూ పాకిస్తాన్ విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చి దిద్దడంలో అధ్యాపకుల విద్యావేత్తల బాధ్యతలు వివరించారు. విద్యార్థులు జీవితంలో పరిణతి చెందిన విధంగా స్థిరపడకపోతే ఉపాధ్యాయులే బాధ్యులు కావలసిన హెచ్చరించారు

ఢాకా విద్యార్థి ప్రదర్శనలు

పశ్చిమబెంగాల్ పత్రికలపై పాకిస్తాన్ ఆరోపణ

ఢాకా, మార్చి 27 పశ్చిమ బెంగాలు పత్రికలు ఆకాశవాణీకూడా ఢాకా విద్యార్థి ప్రదర్శనలపై వార్తల విషయంలో వాస్తవ రెచ్చగొట్టేరీతిగా యిస్తున్నారని, పాకిస్తానులోను దానికి చెలుపలా కూడా కమ్యూనిస్టులు మున్నగువారు లేనిపోని పుకార్లతో విద్యార్థుల ఆందోళనకు దోహదమిస్తున్నదనీ పాకిస్తాను ప్రభుత్వం ఒక పత్రికాప్రకటన ద్వారా నేడారోపణ చేసింది



శ్రీశైలంలో జేవస్థానంవారి గోశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం ఈ నెల 22 వ తేదీన జరిగిన ఈ ఉత్సవంలో భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా, రాష్ట్ర ధర్మాదాయ కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యకూడా పాల్గొన్నారు.

2 వ విజయవంతమైన వారం
సెలెక్ట్ (మద్రాసు) లో
రోజూ 2-45, 6-15, 9-45 గంటలకు
నుశీలవ వారి
"బికారి రాముడు" (తెలుగు)
రాజమలోచన జీ వరలక్ష్మి, కాంతారావు, నాగభూషణం పి ఎస్.ఆర్, రమణారెడ్డి.
ఆదివారం ఉదయం 10 గంటలకు
"భక్త విజయం" (తెలుగు)

శ్రీ కుమారి బోస్ అదృష్టప్రైజు కంపెనీ [రిజిష్టర్డు]
209, పెద్దకాపువీధి, తిరుపతి, చిత్తూరుజిల్లా
20-3-62 తేదీన మా హెడ్డాఫీసుకద్ద పురప్రముఖుల యెదుట తమ ప్రైజు టిక్కెట్లను కులకడమైనది. అందులో మొదటి ప్రైజు రు. 2500/-లు కె. వెంకటయ్య (తుంబూరు హరిజనవాడ) 2 వ ప్రైజు రు. 1000/-లు వి. కృష్ణయ్య (మిద్దిగుంట హరిజనవాడ) 3 వ ప్రైజు రు. 500/-లు గురుస్వామి (కొళిహాపి) వీర్లకు లభించినవి. మిగతా ప్రైజులు వారివారి అడ్రస్సుల మేరకు తెలిపియున్నాము. కాన ఈ ప్రైజులను ఒక నెలరోజులవరకు పొందవచ్చును అటుపైన కంపెనీకి జవాబుదారీలేదు.
ప్రొపైయిటరు : అర్. జి. నాయుడు.

ఇప్పుడు! మునుపటి కంటే బాగుంది!

'ఆస్ప్రో'

క్రొత్త గులాబి మరియు ఊదా రంగు ప్యాకులో లభిస్తోంది

• ఆరోగ్యరక్షకముగా ప్రజలకు నమ్మదగినది • గారికొరదు • తేలు మరియు మురికిపుండ్ల మరక్షితము చేయుటకివది మీరు ఎక్కడికైనా మీకు వెళ్ళకమ్మరు.

'ఆస్ప్రో' తీసుకోండి—నొప్పులు మరియు జ్వరం, తలనొప్పి, జలుబు మరియు ఫ్లూ మరియు జ్వర లక్షణములు పోగొట్టుకోండి. వెంటనే గుణము కలిగించే మందును వెనకా ముందూ చూడక వేసుకోండి. మీకు అమృతముగా ఉపకరణమును కలుగుతుంది. కాని తరువాత కలిగే మందకొడితనము లేక క్షీణత ఉండదు.

మరల నిజముగా స్వస్థత పొందండి

నికొలాస్‌వారి తయారు

విశాఖ రేవునుంచి ఎగుమతులు తగ్గుదల

పొగాకు, బియ్యం, కరక్కాయలకు రైల్వే రవాణా వసతిలోపం: కూలిరేట్లు అధికం

(స్వకీయ ప్రతినిధి)

విశాఖపట్టణం, మార్చి 28: విశాఖపట్టణం రేవునుంచి పొగాకుఎగుమతులు పూర్తిగా మందగించాయి. ఇక్కడ రవాణా పూర్తిలు, ఇతరత్రా ఖర్చులు హెచ్చుగా వుండడం దీనికి కారణం: ఇది పొగాకు ఎగుమతి కాలం. అయినా కన్నేళ్ళన్నిటి కంటే ఈ ఎగుమతులు అవకాశాలు కనిపించడంలేదు

సాధారణ ఈ రోజుల్లో తొమ్మిది పదివేల కేసుల పొగాకు ఇక్కడినుంచి ఎగుమతి జరిగేది. కాని ఇప్పటి మూడు వలసుబట్టి మూడు వేల కేసులకు మాత్రమే అవకాశం కనిపిస్తున్నది.

బియ్యం కరక్కాయల ఎగుమతి కూడా తగ్గిపోయింది అయితే దీనికి కారణం కోటాల పరిమితి వీని లో బియ్యం ఎగుమతికి మధ్య ప్రదేశ్ లో కూడా అందుబాటులో వున్నాయి రైల్వే వ్యాగనుల కొరతవల్ల కరక్కాయల ఎగుమతి పన్నగిగ్గింది పోతే కూలి రేట్లు కూడాకూడి పెరిగిపోవడం కూడా ఈ పరిణామాలను తెచ్చి పెట్టింది.

పరిశ్రమల వృద్ధికి దోహదమిచ్చే ధరలు

ప్రభుత్వానికి వాణిజ్య సమాఖ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ మార్చి 26. పారిశ్రామిక పురోభివృద్ధికి దోహదమిచ్చే విధంగా ధరల నిర్ణయ విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వానికి భారతీయ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య విజ్ఞప్తి చేసింది

సమాఖ్య 85 వ వార్షిక సమావేశం రెండవరోజున ఆర్థిక విధానానికి సంబంధించిన తీర్మానాన్ని, ధరల విధానం పై తీర్మానాన్ని పారిశ్రామికోత్పత్తి విస్తరణకుగల అవరోధాలను పేర్కొన్న తీర్మానాన్ని, మూడింటినీ ఏకగ్రీవంగా ఆమోదించారు

రైలు రవాణాకి పెరగాలని, విద్యుచ్ఛక్తి టెలిఫోన్-టెలిగ్రాం సేవాశాఖలపట్ల పూర్తి శ్రద్ధను కనబరచాలని ఆర్థిక తీర్మానం కోరింది.

పరుకులు పుష్కలంగా లభించే విధంగా ధరల విధానం అనుసరించాలని శ్రీ యస్ పి. జైన్ సూచించారు లైసెన్సింగు పద్ధతిలోగల లోపాలను తొలగించాలని కోరారు. ఈ తీర్మానాన్ని శ్రీజైన్ ప్రతిపాదించారు.

మూడవ తీర్మానంలో ప్రస్తుత పారిశ్రామిక స్వరూపం చూడగా ఎగుడు దిగుడులుగా వున్నట్లు తోచుందని పేర్కొన్నారు విదేశీ పెట్టుబడి బాగా రావడానికి ప్రోత్సాహం ఇచ్చేనిమిత్తం లైసెన్సింగు నిబంధనలు సూక్ష్మీకరించి కార్య విధానాలు సవరించాలని, ఆ విధంగా ఉత్పత్తి పెరిగి ఖర్చు తగ్గాలని వివరించారు. శ్రీ డి. సి. కొఠారీ ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పెట్టుబడిపై తగినంత రాబడి లేకపోవడమే మన దేశంలో త్వరితగతిని పరిశ్రమలు విస్తరించక పోవడానికి ఒక కారణమన్నారు కంట్రోళ్ళ పద్ధతులను శ్రీ జి. యం. పొడి విమర్శించారు.

ధరల విధానానికి సంబంధించిన తీర్మానంలో ప్రభుత్వము టారిఫ్ సంఘము ధరల స్థాయి నిలిచేందుకు యదార్థాలను గమనించి ధరలను నిర్ణయిస్తున్నారని, తత్ఫలితంగా కొన్ని సందర్భాలలో కొరత ఏర్పడు తోందని పేర్కొన్నారు. ఈధరలు ఖర్చులను పూర్తిగా దృష్టిలోకి తీసుకోవడంలేదని పెట్టుబడిపై లాభం ఏరేటుకు వస్తున్నదో కూడా గమనించడం లేదని, ఇందువల్ల అవహాదడపా పరిశ్రమల సామర్థ్యం కూడా దెబ్బతింటోందని విమర్శించారు సాంకేతిక వృద్ధి అధికోత్పత్తి వల్ల ధరలు నిలకట్ట వచ్చునని సూచించారు.

అమెరికన్ ప్రతినిధులకు కారు ప్రమాదం

ఇండోరు, మార్చి 27: అమెరికన్ సాంకేతిక సహాయసంస్థ ప్రతినిధులిద్దరు కుమారి బ్రాఫీ, కుమారి హీత్ - కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.

వీరు, అధికారిక మైన కని మీద గ్వాలియర్ వెళుతుండగా ఇక్కడికి 60 మైళ్ళలోఉన్న పారంగ పూర్ వద్ద ఈ ప్రమాదం జరిగింది.

వీరిద్దరు ప్రయాణంచేస్తున్న కారు ఒక ట్రక్కుతో గుద్దికున్నది కారు డ్రైవరు, రోడ్డు బిడ్డవద్ద ట్రక్కును దాటకుండా పోయేందుకు ప్రయత్నించి దాన్ని ఢీకొన్నాడు డ్రైవరుకూడా తీవ్రంగా గాయాలైనవి.

ముగురిని ఇండోర్ తీసుకొనివచ్చి నర్సింగ్ హోంలో చేర్చారు ప్రాణాపాయం ఏమీలేదని తెలిసింది.

ఈ కారుప్రమాదం సంగతి టెలిఫోన్‌ద్వారా ఢిల్లీలోని అమెరికన్ రాయబారి కార్యాలయానికి తెలపగా, కుమారి బ్రాఫీకను ఒక డాక్టరును అమెరికన్ రాయబారి విమానంలో ఇండోరు పంపారు. వారువచ్చి తమ గాయపడ్డవారిని ఆ విమానంలో ఢిల్లీ తీసుకొనివెళ్ళారు.

పార్లమెంటు కృషిపై ఢిల్లీలో ప్రదర్శనం

శ్రీ అయ్యంగార్ చే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 26 భారతద్వితీయ పార్లమెంటు కార్యకలాపాలు, సాధించిన విజయాలపై ఏర్పాటు చేయబడిన ప్రదర్శనశాల నేడిచట సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ప్రదర్శనం లోక్‌సభ సచివాలయంచే ఏర్పాటు చేయబడింది ఇది వారంరోజులు వుంటుంది. ప్రదర్శనశాలలో భారత రాజ్యాంగం పుట్టుక, పెరుగుదల పార్లమెంటు కృషిని సూచించే చిత్రపటాలు, ఛాయాచిత్రాలు ప్రదర్శింపబడ్డాయి భారతదేశంలో ప్రజాస్వామ్యం దృఢంగా వేళ్లూదన్నుకున్నదని భావిలో మరింత పటిష్టమవుతుందని శ్రీ అనంతశయనం అయ్యంగార్ తెల్పారు.

గత పదేళ్లలో పార్లమెంటు చేసిన కృషిని సమీక్షిస్తూ వారు పార్లమెంటు అమలు చేసిన పెక్కు శాసనీయమైన సాంఘిక చట్టాలను గూర్చి పేర్కొన్నారు. ముఖ్యంగా ఢిల్లీ భూగరిష్ట పరిమితి చట్టం తిత్సంబంధ చట్టాలు దేశానికి సమూలా కొగలవని వారు మెచ్చుకున్నారు

తమ అధికార కాలంలో ఆరోపణల సమితి అవకాశాలను విస్తరించామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని పార్లమెంటు ప్రజల అభిమానాన్ని వెల్లడిచేసే సముచిత సాధనం కాగలదని ఆశిస్తున్నామని వారు తెల్పారు.

విమానం కూలి 22 మంది మృతి

మియామీ (ఫ్లోరిడా), మార్చి 28:—క్యూబన్ విమానం నిన్న రాత్రి క్యూబా తీరాన సముద్రంలో కూలిపోయి 22 మంది మరణించారు ఈ సంగతి హవానా రేడియో ప్రకటించింది

బిన్నీవారి మేఫేర్
మీ రీతికి పొగడ్త

బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ అగ్రహారం రోడ్, బెంగుళూరు—3
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి కొత్త బిన్నీవారి మేఫేర్ వర్టింగ్‌రోబంతా నలిగిపోకుండా కొత్తగా ఉంటుంది. శ్రేష్ఠమైన విదుపాటి మాలుతో తయారైనది. తెల్లటి తెలుపులోను కొత్తకొత్త రంగులలోను లభిస్తుంది. బిన్నీవారి ఇతర అందమైనవర్టింగులు పింపనీ, మాస్టర్ కోట్ శిల్పాయెడ్, పీరాడీ & కంపెనీ ఇన్‌కార్పొరేటెడ్, యు.ఎస్.ఎ. వారి రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు 'కాన్‌పొరైటెడ్' గుర్తు ఈ మూడు వస్త్రాలమీద ఉంటుంది. ఆ గుర్తును ఉపయోగించడానికి మేము అధికారికముద్రపొంది రిజిష్టరు చేసుకొన్నాము.

JWT-BIN-M 743

రమ్యమైన 2 వవారం

చిత్రకళా సమర్పించు
శరదుణా ఫిలిమ్స్ వారి
ప్రాయశ్చిత్తం
మాటలు-పాటలు అనిసెట్టి
సంగీతం విశ్వనాథన్-రామమూర్తి
దర్శకత్వం పి.భీమసింగ్
వాహినీ రిలీజ్

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad Phone: Madras 22244 & 21747 Hyderabad 5703.